# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక: 249 (కాంప్లిమెంటరీ కాపీ) 28-5 - 2024 పేజీలు : 12

Digital Edition


# ఫోన్ ట్యాపింగ్ కేసులో..

# పెద్ద లిస్ట్



## బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారినోళ్లే టార్గెట్

- బీ ఆర్ ఎస్ లీడర్స్ ఫోన్లు కూడా ట్యాప్
- పార్టీ నీ ట్రోల్ చేసిన వాళ్లు కూడా లక్ష్యం
- రాధాకిషన్ రావు విచారణ లో వెల్లడి
- సొంత పార్టీ నేతలపైన నిఘా
- అప్పటి ఓ మంత్రి ఆదేశాలతో ట్యాపింగ్
- సంచలన విషయాలు వెలుగులోకి
- శంబిపూర్ రాజు, కడియం ఫోన్ ట్యాప్!
- రోహిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి ఫోన్ కూడా!!
- తీగల, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ టాప్!!





2లో..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన బడా నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు రాధాకిషన్ రావు ఒప్పుకున్నాడు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులు పోలీసు కస్టడీలో ఉన్నారు. తాజాగా.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరోమాజీ ఓఎస్డీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ప్రభుత్వంతో పాటు బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తులపై నిఘా ఉంచినట్లు విచారణ సందర్భంగా తన వాంగ్మూలంలో రాధాకిషన్ రావు వెల్లడించారు. సొంత పార్టీ నేతలపై కూడా నిఘా ఉంచాలని బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న అప్పటి మంత్రి ఆదేశించినట్లు చెప్పారు.



## విద్యార్థులకు నాణ్యమైన

# విద్యను అందించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలి
- అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులను పూర్తిచేయాలి:
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సిద్దిపేట టైమ్స్:మెదక్ ప్రత్యేక ప్రతినిధి:

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రామాయంపేట మండలం లోని దామరచేరు గ్రామం లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆరా తీశారు.

విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ఫ్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారం లో పండ్ల మొక్కలు నాటేందుకు

మిగితాది 2లో...

## పార్లమెంట్ ఎన్నికల అంతిమ ఫలితాన్ని ఆకస్మికంగా ప్రకటించవద్దు

- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్



మెదక్:

పోలైన ఓట్ల లెక్కింపు అన్ని విధాలుగా సక్రమంగా జరిగిందో లేదో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది ఫలితాన్ని ప్రకటించాలని ఆయన అన్నారు. సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు.

మిగితాది 2లో...



## బీసీజీ టీకా పై ఒకరోజు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల శిక్షణ

:మెదక్:

జిల్లా జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దలకు టిబి వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు పర్యవేక్షణ అధికారులకు ఆశ నోడల్ పర్సన్ లకు టిబి నోడల్ పర్సన్ లకు ఎం ఎల్ హెచ్ పి లకు

మిగితాది 2లో...

టార్గెట్ కేసీఆరా!?



## బ్రహ్మోత్సవాలకు వేంకటేశ్వరాలయం

# ముస్తాబు

- నేటి నుండి ఆరు రోజుల పాటు నిర్వహణ
- బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ టీవీ నగేష్ విష్ణు

2లో..



సిద్దిపేట పట్టణం మోహినిపురా లో గల ప్రసిద్ధ వేంకటేశ్వర ఆలయం 49వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. నేటి నుండి వచ్చే నెల 2 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ టీవీ నగేష్ విష్ణు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని వేంకటేశ్వర ఆలయంలో నేటి నుండి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసన ములచే 49వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

### జూన్ 5న ఓట్ల లెక్కింపు



2లో..

## అమెరికాలో రోడ్డు ప్రమాదం,
# తెలంగాణ యువతి మృతి

(మొదటిపేజీ తరువాయి)




ఆదివారం రాత్రి న్యూయర్క్ లో సౌమ్య రోడ్డు ప్రమాదానికి గురైంది.
అమెరికాలోఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సౌమ్య మృతి చెందింది. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న సౌమ్యను అతివేగంతో వచ్చిన కారు ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. సౌమ్య చదువుతో పాటు పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఉన్నత చదువులు చదివి పై స్థాయికి వెళ్తుందని ఆశించిన కూతురు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిందని సౌమ్య తల్లిదండ్రులు కోటేశ్వరరావు, బాలమణి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సౌమ్య మృతదేహాన్నిస్వస్థలానికి తీసుకొచ్చేందుకు కటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషయంలో నెలకొంది.

**అమెరికాలో ఏపీ విద్యార్థి మృతి**

అమెరికాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ విద్యార్థి మృతి చెందాడు. న్యూయార్క్ లో జరిగిన బైక్ ప్రమాదంలో ఏపీ విద్యార్థి మృతి చెందినట్టు రాయబార వర్గాలు ప్రకటించారు. న్యూయార్క్ లోని భారత కాన్సులేట్ జనరల్ ట్విట్టర్ పోస్టులో న్యూయార్క్ సబ్అర్బన్‌లో జరిగిన ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థి బెలెమ్ అచ్యుత్ బుధవారం సాయంత్రం బైక్ ప్రమాదానికి గురై మరణించినట్లు ప్రకటించారు. విద్యార్థి మృతికి సంతాపం తెలియజేశారు. అచ్యుత్ మరణంపై విచారం వ్యక్తం చేస్తూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ట్వీట్ చేశారు.
అచ్యుత్ మృతదేహాన్ని భారత్ కు పంపించడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు బాధిత కుటుంబంతో పాటు, స్థానిక సంస్థలతో న్యూయార్‌క్‌లోని భారత రాయబార వర్గాలు సంప్రదింపులు జరుపుతున్నట్టు వెల్లడించారు. అమెరికాలోని న్యూయార్‌క్‌లో గత బుధవారం జరిగిన బైక్ ప్రమాదంలో ఏపీకి చెందిన విద్యార్థి అచ్యుత్ మృతి చెందినట్లు కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా గురువారం ట్వీట్ చేసింది. బెలెం అచ్యుత్ న్యూయార్క్ స్టేట్ యూనివర్శిటీలో విద్యార్థిగా ఉన్నాడు. మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా సంతాపం తెలిపింది, అతని కుటుంబ సభ్యులతో తాము టచ్ లో ఉన్నామని, స్థానిక ఏజెన్సీలు కూడా అన్ని సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన
# విద్యను అందించాలి

(మొదటిపేజీ తరువాయి)



కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరమ్మతులు పూర్తి కాగానే వైట్ వాష్ వేయించాలన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల ఫోటోలు పనులు ప్రారంభించడానికి ముందు, పనులు జరుగుతున్న సమయంలోను, పనులు పూర్తి అయిన తరువాత మూడు రకాల ఫోటోలను భద్రపరచాలని ఆయన పేర్కొన్నారు.పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. కలెక్టర్ తరగతి గదులన్ని తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నీలకంఠం, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు
# వేంకటేశ్వరాలయం ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

28న సాయమారాధన, వాసుదేవ పుణ్యహవచనం, 29న ప్రాతఃకాల ఆరాధన, భేరి పూజ, 30న సుప్రభాత సేవ, ఎదుర్కోళ్ల ఉత్సవం, మంగళ శాసనం, 31న బలిహారణం అరగింపు, విపంచి మ్యూజికల్ అకాడమి వారిచే భక్తి సంగీత కార్యక్రమం, శ్రీ స్వామి వారి తిరు కల్యాణం, అన్నప్రసాద వితరణ, జూన్ 1 న స్వామి వారి దివ్య రథయాత్ర, 2న మహాపూర్ణహుతి, స్వామి వారికి ఏకాంత సేవ, తదితర కార్యక్రమాలు నిర్వహిచనున్నట్టు చెప్పారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## బీసీజీ టీకా పై ఒకరోజు
# వైద్య ఆరోగ్య శాఖ అధికారుల శిక్షణ

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ గారు ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బి సి జి వ్యాక్సినేషన్ కు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుగ్గా సాగుతుందని ఇప్పటికే వివిధ స్థాయిలలోని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ కేంద్రాలు ,వ్యాక్సినేషన్ కేంద్రాలలో వ్యాక్సిన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు .ఒక కుటుంబంలో 18 సంవత్సరముల వయసు దాటిన వారిని 60 సంవత్సరముల వయసు పైబడిన వారిని పొగ త్రాగే వారు , మధుమేహ వ్యాధితో బాధపడే వారిని గుర్తించనున్నారు .తక్కువ బరువు ఉన్నవారు, ఐదేళ్లలో క్షయ ఔషధాలు వాడిన వారిని ,క్షయరోగితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించనున్నారు .ఇలాంటి వారికి బీసీజీ టీకాను అందించాలని వైద్యశాఖ నిర్ణయించినది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ స్నేహ శుక్ల డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ , డాక్టర్ భాను స్టేట్ టిబి కోఆర్డినేటర్ ,డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఎస్ ఎం ఓ, డాక్టర్ విజయనిర్మల డిప్యూటీ డి ఎం హెచ్ ఓ నర్సాపూర్ ,డాక్టర్ అనిలా డిప్యూటీ డిఎంహెచ్వో మెదక్ ,డాక్టర్ అరుణ శ్రీ డిప్యూటీ డిఎంహెచ్వో తూప్రాన్ డాక్టర్ మాధురి జిల్లా ఎమినైజేషన్ అధికారిని, డాక్టర్ నవీన్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ టి బి, శ్రీనివాస్ డిప్యూటీ డెమో ,రమ హెల్త్ ఎడ్యుకేటర్ సునీల్ వివిధ పి హెచ్ సి వైద్య అధికారులు మరియు సూపర్వైజర్ లా స్టాప్ ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## పూల్లూరు గ్రామంలో
# హనుమాన్ శోభాయాత్ర

హనుమాన్ జయంతి సందర్భంగా పూల్లూరు గ్రామంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో 12 అడుగుల భారీ హనుమాన్ విగ్రహంతో నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. పూల్లూరు హనుమాన్ ఆలయం నుంచి పుర విధుల గుండా శోభాయాత్ర నిర్వహించి తిరిగి హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. శ్రీరామ, హనుమాన్ నామస్మరణతో గ్రామంలో మార్మోగింది. శోభాయాత్ర లో హనుమాన్ స్వాములు,గ్రామ ప్రజలుపాల్గొన్నారు.





# ఫోన్ ట్యాపింగ్ కేసులో..పెద్ద లిస్ట్




కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందతో విభేదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్యకు విభేదాలు ఉండటంతో వారి ఫోన్లు, తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు విభేదాలు ఉండటంతో వారిపైనా నిఘా ఉంచినట్లు చెప్పారు. అలాగే అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైన నిఘా ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్ల ట్యాప్ చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి, సరిత తిరుపతయ్య, జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణ ఫోన్ల ట్యాప్ చేసినట్లు చెప్పారు.
బీజేపీ నేతలు ఈటల, బండి సంజయ్, ఎంపీ అరవింద్ అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాధాకిషన్ రావు ఒప్పుకున్నారు. మీడియా యజమానుల ఫోన్లపై కూడా నిఘా ఉంచినట్లు వెల్లడించారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో వీఐపీల సమాచారాన్ని డీఎస్పీ ప్రణీత్ రావుకు ఓ మీడియా యజమాని అందించినట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నేతలకు ధన సహాయం చేసే వారిపై నిఘా ఉంచినట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని కూడా టార్గెట్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని వాట్సాప్, స్నాప్ చాట్ లో మాట్లాడిన వారి వివరాలను సేకరించినట్లు రాధాకిషన్ రావు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన
# ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్






ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. సుమారు 60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు సమాచారం. జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది.
తెలంగాణలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ జరిగింది. అయితే సాయంత్రం 4 గంటల సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఉపఎన్నికలో సుమారు 60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలుస్తోంది. ఈ ఫలితాలు జూన్ 5న వెలువడనున్నాయి. 34 అసెంబ్లీ స్థానాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో ఉపఎన్నిక పోలింగ్ జరిగింది.

**పల్లా రాజీనామాతో**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు నిలిచారు. అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే ప్రధానంగా పోటీ జరిగింది.

**బ్యాలెట్ విధానంలో పోలింగ్**

ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రాధాన్యత ఓటు పద్ధతి నిర్వహించడంతో బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన వైలెట్ రంగు పెన్నుతో అభ్యర్థులకు తమ ప్రాధాన్యతను టిక్ చేశారు. రాష్ట్రంలో ఇటీవల లోక్‌సభ ఎన్నికలు జరగడంతో...ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా ఓటర్లకు ఎడమచేయి మధ్యవేలుకి సిరా చుక్క వేశారు. ఉపఎన్నిక సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ కు 24 గంటల ముందే మద్యం షాపు బంద్ చేయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

**జూన్ 5 ఓట్ల లెక్కింపు**

జూన్ 5న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓట్లను లెక్కించనున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మూడు జిల్లాల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేలమందికి పైగా అధికారుల, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో 118 కేంద్రాలు, అత్యల్పంగా సిద్దిపేట జిల్లాలో 5 బూత్‌లలో పోలింగ్ జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించారు. ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు నిలిచారు. జాబితా ఎక్కువగా ఉండటంతో పెద్ద సైజు బ్యాలెట్ పేపర్ ముద్రించారు. పోలింగ్ కోసం జంబో బ్యాలెట్ బాక్సులను వినియోగించారు.
మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,63,839 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు 49.53 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం 4 వరకూ క్యూలైన్లలో చాలా మంది ఓటర్లు ఉన్నారు. వారి ఓటింగ్ పూర్తయితే పోలింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల అంతిమ ఫలితాన్ని
# ఆకస్మికంగా ప్రకటించవద్దు

(మొదటిపేజీ తరువాయి)




తుది ఫలితం అనంతరం ఫారమ్ నంబర్ 21 సి (గెలుపు సర్టిఫికేట్) జారీ చేయబడుతుంది. రాజీవ్ కుమార్ , జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమీషనర్, దేశంలోని స్పెక్ట్రమ్‌లోని అధికారులందరికీ పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ఇప్పటివరకు విజయవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. కౌంటింగ్‌లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్‌లలో అన్ని చర్యలలో పారదర్శకంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆర్ఓలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే ఏవైనా సమస్యలను నిర్వహించడంలో తీవ్ర జాగ్రత్త వహించలన్నారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, రౌండ్ల వారీగా ప్రకటనలు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్‌లోకి వీడియో కెమెరాలు, సెల్‌ఫోన్లు తీసుకురావడం నిషేధం. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలి. స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి ఈవీఎంఎస్‌ను తీసుకొచ్చే సమయంలో ఏదైనా అలసత్వం ఉంటే ఎలాంటి లొసుగులు లేదా ప్రోటోకాల్ ఉల్లంఘన జరగదని ఆయన చెప్పారు. VVPAT స్లిప్‌లను జాగ్రత్తగా నిర్వహించాలని మరియు భవిష్యత్తులో ధృవీకరణ/వ్యాజ్యం ఏదైనా ఉంటే వాటిని లెక్కించిన తర్వాత వాటిని నియమించబడిన సీల్డ్ కవర్‌లో ఉంచాలని CEC ROలను కోరింది. హైదరాబాద్ నుంచి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్, అడిషనల్ సీఈఓ డీఎస్ లోకేశ్ కుమార్, జాయింట్ సీఈఓ సరఫ్ రాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు అబ్దుల్ హమీద్, బి. హరిసింగ్‌లతో కలిసి సదస్సుకు హాజరయ్యారు. మెదక్ కలెక్టర్ కార్యలయం నుంచి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నియమాలను తప్పనిసరిగా పాటించి కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు చేశామని ,కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని , కౌంటింగ్ ను పారదర్శకంగా ,సీసీటీవీ కెమెరాలు,కేంద్ర బలగాలు పహారా ల ముందు కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పద్మాశ్రీ ఆర్డీవో రమాదేవి, అధికారులు,
సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని వైద్యానికి డాక్టర్ కు సంబంధం లేదు

**- డాక్టర్ చెప్పిన సలహాలు పాటించలేదు**

**- పేషెంట్ లక్ష్మణ చారి వెల్లడి**



నా ఆరోగ్యం పై కొంతమంది దుష్ప్రచారం చేస్తూ తప్పుడుగా ప్రవర్తిస్తున్నారని బాధితులు మరోజు లక్ష్మణ్ అన్నారు.సిద్దిపేట టైమ్స్ విలేరికరి బాధితున్ని సంప్రదించగా వివరాలు ఇలా చెప్పడం జరిగింది. నాకు ఒంటిపై తెల్ల మచ్చలు రావడంతో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట చర్మ వ్యాధుల హాస్పిటల్ కి వెళ్లడం జరిగిందని అన్నారు. నా ఒంటిపై ఉన్న మచ్చలను డాక్టర్ చూపించగా దీనికి సంబంధించిన వైద్యం ఇక్కడ దొరకదని చెప్పాడన్నారు. ఎలాగైనా కచ్చితంగా తెప్పించి నా మచ్చలు పోయేటట్టు చూడమని బాధితులు డాక్టర్ బ్రతిమిలాడగా వారం రోజుల తర్వాత డాక్టర్ సిద్దిపేట నుండి ధన్వంతరి ఆయుర్వేదం పౌడర్ తెప్పించి ఇచ్చాడన్నారు. ఇచ్చేటప్పుడు డాక్టర్ గారు దానిని ఎలా వాడాలో సూచనలు అందించారని,కానీ నేను డాక్టర్ గారు చెప్పినట్లు చేయకుండా నాకు నచ్చినట్లు చేయగా ఒంటిపై పూర్తిగా ఎలర్జీ రావడం జరిగిందన్నారు. నాకు వచ్చిన ఎలర్జీకి లచ్చపేట డాక్టర్ అరుణ్ కు ఎలాంటి సంబంధం లేదని బాధితుడు తెలిపాడు.

**- డాక్టర్ అరుణ్ వివరణ**

దుబ్బాక పట్టణానికి చెందిన మారోజు లక్ష్మణ్ చారి గత 15 రోజుల క్రితం తన దగ్గరికి వచ్చి తన వంటిపై ఉన్న మచ్చలను చూపించి తగ్గేలా వైద్యం చేయమని అడగగా దీనికి సంబంధించిన మందులు తన దగ్గర లేవని చెప్పానన్నారు. ఎలాగైనా తెప్పించి ఇవ్వమని అడగగా డాక్టర్ అరుణ్ తనకు తెలిసిన సిద్దిపేటలోని ధన్వంతరి ఆయుర్వేదిక్ పౌడర్ తీసుకొచ్చి పేషెంట్ కి అందించి ఎలా వాడాలో చెప్పాడు. కానీ పేషెంట్ వాడడంలో అత్యుత్సాహం ప్రవర్తించడం పట్ల ఆ చిన్న వైద్యం పెద్దగా కావడం జరిగిందని డాక్టర్ తెలిపారు. అయినా డాక్టర్ మానవ దృక్పథంతో సిద్దిపేటకు తీసుకెళ్లి పేషెంట్ పూర్తి స్థాయిలో చూయించి తీసుకు రావడం జరిగిందని ఇప్పుడు బాధితుడు ఆరోగ్యంగా ఉన్నాడన్నారు. కానీ కొంతమంది తనపై తప్పుడు ఆరోపణ చేయడం సరైనది కాదని ఏదైనా విషయం ఉంటే పేషెంట్ దగ్గరికి వెళ్లి తెలుసుకోవాల్సిందిగా తెలిపారు.

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ తనిఖీ**

సోషల్ మీడియాలో వచ్చిన వార్తను చూసి లచ్చపేట లోని చర్మవ్యాధుల హాస్పిటల్ ని డిప్యూటీ డిఎంహెచ్ తనిఖీ చేసి హాస్పిటల్ నుండి కొన్ని రకాల శాంపిల్లి తీసుకెళ్లి వాటిని నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు

## భువనగిరి సిపిఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములు మృతి

భువనగిరి మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి మండల్ సిపిఐ కార్యదర్శి ముదిగొండ రాములు.అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు ముదిగొండ రాములు కుటుంబం చిన్నప్పటినుండి కమ్యూనిస్టు పార్టీ భావాల పట్ల ఆకర్షితులై పేదల పక్షాన నిలబడి పనిచేసిన కుటుంబం వారికి ఆ కుటుంబం నుంచి వచ్చిన ముదిగొండ రాములు ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమాన్నైనా ముందుండి నడిపించినటువంటి మండల కార్యదర్శి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల పలువురు నివాళులు అర్పిస్తూ ప్రగాడ.సానుభూతిని తెలియజేశారు

## ఓటు హక్కు వినియోగించుకున్న హాలియా మున్సిపాలిటీ ఉద్యోగులు



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ ///నల్లగొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//హాలియా// మున్సిపాలిటీ//

వరంగల్ – ఖమ్మం– నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా నేడు హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 530 లో ఓటు హక్కు వినియోగించుకున్న హాలియా మున్సిపాలిటి ఉద్యోగులు.పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఉన్న కుల బాంధవునికి ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్.

రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్ కె ఫోర్ గడ్డ మీద నివాసం ఉండే గుజ్జ సుధాకర్ పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు సంగం ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రూపులో విషయాన్ని తెలుప పద్మశాలి కుల బాంధవులు స్పందించి వారికి తోచిన విధంగా సహాయం చేయగా **28626=00** రూపాయలు వచ్చినాయి. సంఘం సభ్యులు ఆ డబ్బులు అతని.భార్య కుటుంబ సభ్యులకు అందజేసినారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసినారు.ఈ సందర్భంగా జెనరల్ సెక్రటరీ ఆడేపు తిరుపతి , ఉపాధ్యక్షులు ఆడేపు కృష్ణ కుమార్ మాట్లాడుతూ మా కుల బాంధవుడు గుజ్జ సుధాకర్ పరిస్థితి చూసి మా మనసు కలత చెందింది అని అదే విధంగా మా కులబంధవులలో ఎవ్వరైనా ఇలా తీవ్ర అనారోగ్యంతో ఉన్న సమాచారం మాకు తెలిపితే వారికి కూడా ఇదే విధంగా సహాయం చేస్తామని పేర్కొన్నారు. ఇంకెవరైనా దాతలు ఉంటే సుధాకర్ గారి భార్య కు సహాయం చేయవలసిందిగా వారు కొరినారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య,అక్కిపెల్లి సమ్మయ్య స్టీరింగ్ కమిటీ సభ్యులు బొద్దున మల్లేష్,ఆడేపు లచ్చన్న, ఇప్పకాయల లింగయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ కుమార్,జాయింట్ సెక్రటరీ వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు సేవ చేయడం ఎంతో అదృష్టం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ శ్రీ పెరిగిద్ద ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ ధర్మశాస్త్ర గోశాలలోని గోమాతల గ్రాసం నిమిత్తం సుల్తానాబాద్ వాస్తవ్యులు,గాదం సుజాత –శ్రీనివాస్ ఒక ట్రాక్టర్ గడ్డిని గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ, మన పరిసర ప్రాంతాల్లో గోశాల ఉండటం మన అదృష్టమని, గోసేవ చేసుకోవడం ఎంతో పుణ్యా కార్యక్రమాన్ని, గోశాల నిర్వహణకు నా వంతుగా చిన్న సహాయం అందిస్తున్నానని, ప్రతి ఒక్కరూ గోమాతను రక్షించే వారికి తమ వంతు సహాయం అందించాలని , శ్రీ ధర్మశాస్త్ర గోశాలలోని గోమాతలకు రేకుల షెడ్డు నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి రేకుల షెడ్డు నిర్మాణముకు తమ వంతు సహాయం అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు మహోన్నతు ,గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య, కమిటీ సభ్యుడు గుండా రవి, తదితరులు పాల్గొన్నారు



## నెక్కొండలో ఎమ్మెల్సీ పోలింగ్ సరలిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ ఖమ్మం నల్గొండ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు చెన్నరావుపేట, నెక్కొండ, దుగ్గొండి మండలాల్లోని పోలింగ్ బూత్ ల వద్ద నేడు జరుగుతున్న పోలింగ్ సరళిని కార్యకర్తలతో కలిసి పరిశీలించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, క్లస్టర్ భాద్యులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఆర్ ఎస్ ఎస్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఎమ్మెల్సీ ఓటు వేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ.మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# కల్పిత విషయాలతో ప్రచారం చేస్తున్నారు

లి టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– బీఆర్ఎస్ బీజేపీ.. కలిసి మా ప్రభుత్వం పై అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని, కల్పిత విషయాలతో ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు. వారు చేసే ప్రచారంలో నయా పైసా నిజం లేదని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సమీక్ష చేస్తే.. అస్తవ్యస్త పరిస్థితి అని, సివిల్ సప్లై లాసులు 11 వేలా కోట్లు అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు. రైస్ మిల్లుల దగ్గర ధాన్యం 20 వేలా కోట్ల ధాన్యం వదిలేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నేతలు అని ఆమె మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు విషయంలో గత పాలకుల కంటే కొనుగోలు ముందు మొదలు పెట్టాం.. డబ్బులు వెంటనే ఇచ్చేలా ఏర్పాట్లు చూశామని, తాలు.. తరుగు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఉందన్నారు. వీలైనంత వరకు తాలు..తరుగు తగ్గించామని,10 శాతం తాలు తరుగు తీస్తున్నారు. అని ఓ పెద్ద మనిషి అంటారన్నారు. వెయ్యి కోట్లు ఉత్తమ్ తీసుకున్న అట అని, ఇంత నిచపు మాటలు మానుకోవాలన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో యూ ట్యాక్స్ వసూల్ చేస్తున్ననంటూ బీజేపీ ఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వినతిపత్రాలు తీసుకొచ్చి సీఎం దగ్గరికి పోయి.. లోపలికి వెళ్లాక ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయాలు మాట్లాడినట్లు కాదని మహేశ్వర్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. ఇటీవల ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సచివాలయానికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. ఇక, బీజేపీ ఫ్లోర్ లీడర్ పదవి కోసం ఆయనే ఢిల్లీకి డబ్బులు పంపినట్టు ఉన్నారని ఆమె అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెయ్యి కోట్లు తీసుకున్నానని మాట్లాడుతున్నారు, కానీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరి దగ్గర నయా పైసా కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్ పై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఇలాంటి నీచపు మాటలు మానుకోవాలని చురకలంటించారు. ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతి బీజేపీకి ఉందని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. బీఆర్ఎస్, బీజేపీ మాటల్లో నిజం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.200 కోట్ల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, అలాంటిది ధాన్యం కొనుగోళ్లలో రూ.2 వేల కోట్ల అవినీతి ఎలా జరిగిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ప్రశ్నించారు. మంత్రి పై తప్పుడు ఆరోపణలు చేస్తే అస్సలు ఊరుకునేది లేదని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖను గత



బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని, రూ.11 వేల కోట్ల అప్పుల్లో ముంచిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఫైర్ అయ్యారు.

# ధాన్యం కొనుగోళ్లే 200 కోట్లు.. వెయ్యి కోట్ల స్కాం ఎలా?

– కిషన్‌రెడ్డిని ఓవర్‌టేక్ చేయాలని అడ్డగోలు మాటలా?

–ఢిల్లీకి పైసలు పంపి, పదవిని మీరు కొనుక్కున్నారేమో!

– తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :–**

“బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని తొందరగా ఓవర్ టేక్ చేయాలని ఆ పార్టీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డికి ఉండొచ్చు! అందుకోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా? రూ.1.30 కోట్ల టన్నుల ధాన్యం కొనుగోళ్లలో రూ.వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని మాట్లాడుతున్నడు.జరిగిన కొనుగోళ్లే 30 లక్షల టన్నులు. మొత్తం రూ.200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు జరగకుండా రూ.వెయ్యి కోట్ల కుంభకోణం ఎలా సాధ్యమవుతుంది?” అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోళ్లలో మంత్రి కమీషన్ తీసుకుని వెయ్యి కోట్లు ఢిల్లీకి పంపానంటూ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతున్నారని, కొత్తగా బీజేపీలో చేరిన ఆయన ఢిల్లీకి పైసలు పంపి ఫ్లోర్ లీడర్ పదవిని కొనుక్కున్నారేమో కానీ.. ఆ సంస్కృతి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు లేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల పేరుతో ప్రభుత్వ పెద్దలను కలిసి లోపల భూముల గురించి మాట్లాడే సంస్కృతీ తమది కాదన్నారు. సోమవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు. తమ ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖపై బీజేపీ, బీఆర్ఎస్ కలిసి విషప్రచారం చేస్తున్నాయని, వాటి ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసి వదిలేసిందన్నారు. కార్పొరేషన్ రుణాలు రూ.58వేల కోట్లు ఉండగా నష్టాలు రూ.11వేల కోట్లు ఉన్నాయన్నారు. ఆరు నెలలుగా పరిస్థితులను చక్కదిద్ది రైతులు, వినియోగదారులకు తాము మేలు చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ బదనాం చేయాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇంతవరకు ఒక్కగింజ సన్నబియ్యం కొనుగోలు గానీ, ఒక్క గింజ సన్న వడ్ల అమ్మకం కానీ జరగలేదన్నారు. ప్రభుత్వం వద్ద స్టాకు ఉన్న సన్న వడ్లనే మిల్లింగ్ చేసి సరఫరా చేయబోతున్నట్టు ఆమె తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు చెబుతున్న ప్రకారం కిలో రూ.42 చొప్పున ఎంత సన్నబియ్యాన్ని వారు సరఫరా చేస్తే అంతా కొంటామని చెప్పారు. అయితే వారికి టెండర్ షరతులు వర్తిస్తాయన్నారు. మిల్లర్ల విషయంలో నిబంధనలు కచ్చితంగా అమలుచేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. గత ప్రభుత్వం కూడా ఇలానే వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి రాకపోయేదన్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని అమ్మేసుకున్న 43 మంది మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగిస్తే బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లకు ఎందుకంత బాధ అని ప్రశ్నించారు. డిఫాల్టర్లు ఈ బీజేపీ, బీఆర్ఎస్ నేతలతో చేరి అబద్ధాలు మాట్లాడిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయినా సీట్లు రావట్లేదన్న అక్కసుతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గత ఏడాది ఎంజీఎం ఆసుపత్రిలో 121సార్లు కరెంట్ బ్రేక్‌డౌన్ అయిందని, పేషెంట్‌పై ఎలుకలు దాడి చేశాయని ఒక ప్రశ్నకు ఆమె సమాధానంగా చెప్పారు. వాస్తవాలు మాట్లాడితేనే పెద్దలీడర్ అవుతారని మహేశ్వర్ రెడ్డికి హితవు పలికారు.

# చేనేతకార్మికులు[టీనేతన్నయాప్]నుసద్వినియోగం చేసుకోండి...

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం. రామకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా లోచేనేతవృత్తిపైజీవనాధారంకొనసాగిస్తున్నటువంటి చేనేత కార్మికులు తెలంగాణరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన (టి నేతన్న యాప్) నందు చేనేత కార్మికులయొక్కవివరాలను పూర్తి చేసి (టీ నేతన్నయాప్)లోనమోదుచేసుకోవాలని,తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ చేనేత కార్మికులకుపత్రికప్రకటనద్వారాతెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భవిష్యత్తులోకేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఏ ఒక్క సంక్షేమపథకమైనా ఈ నేతన్న యాప్ నందు ఉన్నటువంటిచేనేతకార్మికులకుమాత్రమేవర్తిస్తుందని కాబట్టి జియో ట్యాగ్,కలిగిఉన్నటువంటిప్రతిఒక్కచేనేతకార్మికుడు ఈ నేతన్న యాప్ లోనమోదుచేసుకోవాలనిఆయనతెలియజేశారు

త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల భవిష్యత్తు గురించి ఆలోచించి భవిష్యత్తులో చేనేత కార్మికుల యొక్క ఆకలి చావులుఉండకూడదన్న దృఢ సంకల్పంతోచేనేత కార్మికులకుసంక్షేమపథకాలను ప్రవేశపెట్టాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఆలోచిస్తుంది కాబట్టి అన్నిసంక్షేమపథకాలలో లబ్ధి చెందాలంటే చేనేత కార్మికులు తప్పకుండా టీ నేతన్న యాప్ నందు నమోదు చేసుకోవాలని చేనేతకార్మికులకుఆయన విజ్ఞప్తి చేశారు.



ఇట్టి యాప్ లోచేరడానికి ఇప్పుడు వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## నెక్కొండలో ఎమ్మెల్సీ పోలింగ్ సరలిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ ఖమ్మం నల్గొండ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు చెన్నరావుపేట, నెక్కొండ, దుగ్గొండి మండలాల్లోని పోలింగ్ బూత్ ల వద్ద నేడు జరుగుతున్న పోలింగ్ సరళిని కార్యకర్తలతో కలిసి పరిశీలించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, క్లస్టర్ భాద్యులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఆర్ ఎస్ ఎస్ కన్వినర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఏమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న జడ్పీటీసీ



దంపతులు ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడ్ మండల కేంద్రం లోని పట్టభద్రుల ఏమ్మెల్సీ ఎలక్షన్ లో ఓటు హక్కు ను గుర్రంపోడ్ జడ్పీటీసీ గాలి సరిత రవి కుమార్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ప్రతి ఒకరు కూడ మీ యొక్క ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

## దశదిన కర్మలో పాల్గొన్న నాయకులు



ప్రజాగొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు.

ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొత్తపల్లి సుందర్ రావు దశదినకర్మ లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ ఎంఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఊటుకూరు రత్నాకర్ మాదిగ మండల నాయకులు (గ్రామీణ వైద్యులు )మేకల రమేష్ మాదిగ బజారు అయ్యప్ప కంటూ కృష్ణ కొత్తపల్లి బాబు యోహాను కొత్తపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రశాంతం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


శాసనమండలి ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగాయి.మండలకేంద్రం చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 228లో పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తాజాశీల్దార్ మొగిలి శ్రీనివాసరావు ఏర్పాట్లను, ఓటింగ్ సరళి పరిశీలించారు.ఓటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాజువర్మ బందోబస్తు ఏర్పాటుచేశారు. చర్ల మండలంలో మొత్తం ఓట్లు 1122ఉండగా సుమారుగా870 ఓట్లు పోలయ్యాయి. అని సమాచారం

# కెవిఆర్ హాస్పిటల్ నందు అరుదైన శాస్త్ర చికిత్స

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర లో పాంక్రియాస్ కి వచ్చిన కణితిని సర్జరీ ద్వారా విజయవంతంగా తొలగించిన కే వి ఆర్ హాస్పిటల్ వైద్యులు డా.కోట రాంబాబు

మన మధిర లో అత్యాధునిక మరియు ఎన్నో పెద్ద ఆపరేషన్ లు జరిగే కే వి ఆర్ హాస్పిటల్ నందు మరొక కలికితురాయి వచ్చి చేరింది. మధిర కి చెందిన ఒక యువకుడు కొన్ని సంవత్సరాలనుండి పాంక్రియాటైటిస్ వచ్చి పాంక్రీయాస్ కుళ్ళిపోయి విపరీతమయిన కడుపునొప్పితో బాధపడుతూ వున్నారు. వారు ఖమ్మం లోని ఒక హాస్పిటల్ లోని వైద్యులను సంప్రదించగా వారు ఆపరేషన్ కు లక్షల్లో ఖర్చు అవుతుంది అని చెప్పగా వారు కే వి ఆర్ హాస్పిటల్ గురించి తెలుసుకొని వచ్చి డా. రాంబాబు ని కన్సల్ట్ అవ్వగా అతనికి స్కానింగ్ తీసి వారి వద్ద వున్న రిపోర్ట్స్ అన్నీ పరిశీలించి పాంక్రియాస్ కు పెద్ద కణితి వచ్చింది అని వారికి వివరించి ఆపరేషన్ చేయాలి అని తెలిపారు. ఎన్నో లక్షల్లో ఖర్చు అయ్యే ఆపరేషన్ ను వారి స్థోమత తెలుసుకొని అతి తక్కువ ఖర్చుతో ఆ పాంక్రియాస్ కు వచ్చిన కణితి ని తీసివేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించుటలో డా.కోట రాంబాబు యం ఎస్ మరియు కే వి ఆర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. తమకు ఎంతో ఖర్చు అయి దూరప్రాంతాలలో మాత్రమే జరిగే ఇలాంటి పెద్ద ఆపరేషన్ ను వారికీ తక్కువ ఖర్చుతో విజయవంతం చేసినందుకు వారు డా.కోట రాంబాబు కు మరియు హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డా. రాంబాబు మాట్లాడుతూ ఇటువంటి జబ్బులు ఎక్కువగా దీర్ఘకాలంగా ఆల్కహాల్ త్రాగే వాళ్లలో వస్తుంది అని కాబట్టి ఆల్కహాల్ కి దూరంగా ఉండాలి అనికోరారు. ఆపరేషన్ విజయవంతంగా



జరిగింది అని పేషెంట్ కోలుకుంటున్నాడు అని తెలిపారు. పెద్ద ఆపరేషన్ లు సైతం ఇప్పుడు మన హాస్పిటల్ లో వున్న అత్యాధునిక పరికరాలతో ఉన్నత ప్రమానాలతో తక్కువ ఖర్చుతో ఇప్పుడు మన మధిర లోనే చేయగలగుతున్నాము అని తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ




ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్
///నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.

నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా నేడు తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 529లో ఓటు హక్కు వినియోగించుకున్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పట్టభద్రులు ఆలోచించి,ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా కరాటే ప్రాక్టీస్ క్యాంపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సెల్ఫ్ డిఫెన్స్ పర్ గల్స్ సమ్మర్ క్యాంప్ కరాటే ప్రాక్టీస్ కు ఆడపిల్లలు ప్రతిరోజూ ఉదయం 5:30 నుండి 7:00 గంటల వరకు కరాటే ప్రాక్టీస్ సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకుంటున్నారని మంచి స్పందన వస్తోందని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కోచ్ యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ తెలిపారు. పెవిలియన్ గ్రౌండ్ నందు జరుగుతున్న కరాటే ప్రాక్టీస్ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు ఎక్కడో ఒకచోట ఏదో ఒకరకంగా పురుషుల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని అటువంటి దాడులను అరికట్టేందుకు ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం శారీరక దృఢత్వం పెంపొందించుకునేందుకు కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ పర్ గల్స్ పేరుతో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంపు అనంతరం తక్కువ ఫీజులతో రెగ్యులర్ కరాటే స్కూల్ అనుభవజ్ఞులైన ట్రైనర్లతో నిర్వహిస్తున్నట్లు సాయిరేఖ తెలియజేశారు. ఆసక్తి ఉన్న ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎథిక్ అకాడమీ ఎలిమెంటరీ స్కూల్ కి ఎలాంటి అనుమతులు లేవు

విద్యాశాఖ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలి
టీ.బీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్
ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్ ఎథిక్.అకాడమీ ఎలిమెంటరీ.స్కూలికి.విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న ఇట్టి పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు పర్మిషన్ ఇవ్వకూడదు. టీబీఎస్ఎఫ్.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్. మాట్లాడుతూ.. నివాసం ఉండడానికి ఏర్పరచుకున్న ఇంటిలో స్కూల్ ఏర్పాటు చేసి దీనికి పర్మిషన్ లేకుండా బోర్డు పెట్టి అడ్మిషన్ తీసుకుంటున్న ఎథిక్ ఎలిమెంటరీ స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని, ఇంటికి ఫైర్ పర్మిషన్ కూడా లేదని, సెట్ బ్యాక్ కూడా లేదు. రేపు ఈ స్కూల్లో ఏదన్నా జరగకూడని ప్రమాదం జరిగితే కనీసం ఫైర్ వెహికిల్ తిరగడానికి కూడా సెట్ బ్యాక్ లేని ఇలాంటి బిల్డింగ్లో స్కూల్కు పర్మిషన్ ఇస్తే విద్యార్థులకు ప్రమాదం జరిగినప్పుడు బాధ్యులు ఎవరని వారు ప్రశ్నించారు. కమర్షియల్ బిల్డింగులలో అన్ని అనుమతులు ఉన్న వాటికి మాత్రమే స్కూళ్లకు పర్మిషన్ ఇవ్వాలి తప్ప ఇలాంటి సేఫ్టీ లేని బిల్లింగ్ లకు పర్మిషన్లు ఇచ్చి విద్యార్థులు ప్రాణాలతో చెలగాటం ఆడద్దని వారు తెలియజేశారు. ఇట్టి స్కూలు విషయమై గతవారం డి.ఈ.వో.గారికి వినతిపత్రం సమర్పించి వారి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చివారం రోజులు గడిచినప్పటికీ ఎథిక్ పాఠశాలపై.ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. అనుమతి లేకుండా ఇట్టి స్కూల్లో ఎల్కేజీ, యూకేజీ, బుక్స్ ఎలా అమ్ముతారని, ఇట్టి స్కూల్కు గ్రౌండ్ కూడా లేదని వారు ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులు స్పందించి ఇట్టి స్కూల్ పైన ఎంక్వయిరీ జరిపించి ఎలాంటి అనుమతులు లేని ఎథిక్ ఎలిమెంటరీ పాఠశాలపై చర్యలు తీసుకుని బోర్డును వెంటనే తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో ఇట్టి పాఠశాల ముందు తెలంగాణ బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ తరపున పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మలిదశ ఉద్యమ కారుడు వర్ర గంగా భవాని ,వర్ర వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% హాలియా మున్సిపాలిటి నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా(530 పోలింగ్ బూత్ ) నందు ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వర్ర గంగ భవాని,వర్ర వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్, సి.బి.ఎస్సీ, ఐ.సి.ఎస్.ఇ ప్రచారం చేసుకుంటున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

### ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే ప్రభుత్వం.అమలు చేయాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగం శ్రీకాంత్ ఈదునూరి అభినవ్






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం.భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజుల నియంత్ర చట్టాన్ని తీసుకురావాలని రౌండ్ టేబుల్ సమావేశం చార్వక హాల్ లో నిర్వహించడం నిర్వహించినారు.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్,డివైఎఫ్ఐ నాయకురాలు యామిని,సీఐటీయూ దూలం శ్రీను,రైతు సంఘం సంకె రవి,పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో రోజురోజుకి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు చేలారేగిపోతున్నాయని వారు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల ఒక ఎల్కేజీ విద్యార్థికి 50 వేల నుండి రెండు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది.ప్రభుత్వ నిబంధన ప్రకారం ఫీజులు అనేది నోటీసు బోర్డులో పెట్టాలి కానీ ఏ ఒక్క విద్యాసంస్థ కూడా వారు పాఠశాలలో ఫీజులు బహిర్గతం చేసిన పరిస్థితి లేదు అయినా కానీ విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు.ప్రైవేటు ఫీజుల దందాను నియంత్రించేందుకు తమిళనాడు,కర్ణాటక,మహారాష్ట్ర, రాజస్తాన్,గుజరాత్, పశ్చిమబెంగాల్,పంజాబ్,ఉత్తరప్రదేశ్ సహా 15 రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చాయి. తెలంగాణలో కూడా ఇదే బాట పట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత భావించింది.మంత్రుల సబ్ కమిటీ వేసి ఫీజులు నిర్ణయించాలనుకున్నా చేయలేదు. రాష్ట్రంలో ఫీజులను నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యను ఉచితంగా అందించాలి. కానీ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్వహణ ఉపాధ్యాయులు జీతాలు ఉంటాయి కాబ్బటి ఇంటర్నేషనల్,సిబిఎస్సీ,ఐసిఎస్ఇ లాంటి తోక పేర్లను ప్రచారం చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి.ఆయా సంస్థలు ఫీజులను ప్రతి సంవత్సరం ప్రభుత్వం సమగ్రంగా ఎకౌంట్స్ పరిశీలన చేసి సరైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్వహణ ఖర్చులు 15% మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలి. ఫీజులను ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులు గా ఉండి ఉన్న డిస్ట్రిక్ట్ ఫీజు రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. పాఠశాలలను దుకాణాలు గా మార్చి టై, బెల్ట్, పాఠ్యపుస్తకాలు, అమ్మె వాటిగా మార్చే చర్యలు కూడా నియంత్రణ చేయాలి. ప్రత్యేక చట్టాన్ని ఆమోదించి ప్రతి సంవత్సరం ఫీజులను పక్కగా అమలు చేయాలి. ప్రభుత్వం పరివేక్షణ పెంచాలి. ప్రభుత్వం పరివేక్షణ అధికారులను నియమాలు చేపట్టిన ప్రైవేటు ఫీజులను నియంత్రణ చేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను దిక్కారించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠినంగా చట్టాలు రూపోందించాలి. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రణకై చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు , విద్యావేత్తలు,చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమంలో కలిసి రావాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలోఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ,టి.ఎ.జి.ఎస్ సమ్మక్క,కరీమా,చందు, రాజేశ్వరి ఉమారాణి సరిత బోడక్కశంకరక్క,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దేగ అనిల్ కుమార్ అన్నారు.బీసీ కులగణన చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు నష్టపోతారని అన్నారు.స్థానిక సంస్థల్లో జెడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాలలో బీసీలు పోటీ చేయాలంటే బీసీ కులగణన అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీలో బీసీ కులాలను సమావేశంలో బీసీ కులగణన జరుపుతామని హామీ ఇచ్చిందని అయన గుర్తు చేశారు.

## జమ్మికుంట లోని నాయిని చెరువు కట్టమీద ప్రమాదవశాత్తు తాటివనం దగ్ధం



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జమ్మికుంట లోని నాయిని చెరువు కట్టమీద ప్రమాదవశాత్తు తాటివనం నిప్పు అంటుకొని దాదాపు 20 చెట్లు పైగా మంటలను కాలి పోయాయి. ప్రమాదాన్ని గమనించి సదురు వ్యక్తులు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన సమయానికి రాక తాటి చెట్లు దగ్ధం అయ్యాయని సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శంకర్ గౌడ్ తెలిపారు. అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.



## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సహకారం లేకుండా 21వ శతాబ్దపు భారతదేశాన్ని ఊహించలేమని అన్నారు.దేశ తొలి ప్రధాని వారసత్వం భారతదేశం యొక్క ఆలోచనకు మరియు లౌకికవాదం, స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యం వంటి విలువలకు మార్గదర్శకంగా నిలుస్తుందని, నెహ్రూ ప్రస్తావన లేకుండా భారతదేశ చరిత్ర పూర్తికాదని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని కొనియాడారు. దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, ఐలూరి సత్యనారాయణరెడ్డి డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి, కోట నాగరాజు, కోట డేవిడ్, జింకల కోటేశ్వరరావు, ఆవుల కిరణ్, జమీల్ పాష, ఆళ్ళ కృష్ణ, తోట సాయి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రం లో పోలింగ్ సరళిని పరిశీలించి, పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్షించిన బిజెపి రాష్ట్ర నాయకులు, డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ ప్రబారి బేజాడి బీరప్ప, మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, కార్యకర్తలు, నాయకులు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారులు



మనోహరాబాద్ 27మే(ప్రజా గొంతుక)

విత్తనాలు కొనుగోలులో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు,వానాకాలం పంటల కోసం ముందస్తు చర్యల గురించి రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి,కొండాపూర్,రామయపల్లి,లింగారెడ్డిపేట్ గ్రామాలలో వారు పర్యటించి,రైతులు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు కొనేటప్పుడు తప్పనిసరిగా రశీదులను తీసుకోవాలని,వాటి ప్యాకెట్లను పంట పూర్తయ్యేంత వరకు భద్రపరచుకోవాలని సూచించారు.సంచుల మీద ముద్రించిన తేదీలను పరిశీలించి,కాల పరమితి ముగిసిందా లేదా అని చూసుకోవాలని,లూజు (కుళ్ళ) విత్తనాలు,ఎరువులు కొనకూడదని,విత్తనాలు,ఎరువుల లైసెన్స్ ఉన్న షాప్ లలోనే విత్తనాలు కొనాలని,అపరిచిత వ్యక్తుల దగ్గర కొనవద్దని కోరారు.ఏవైనా సమస్య ఉంటే మండల వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్రవంతి,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సచిన్,నరేందర్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీరన్న ఉత్సవాల్లో బోనమెత్తిన వోడితల ప్రణవ్

### సల్లంగా చూడాలని బీరన్నకు కి మొక్కలు సల్లంగా చూడు బీరన్న అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు.





ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

ఇల్లందకుంట మండలంలోని మల్యాల, లక్ష్మాజపల్లి గ్రామాలలో బీరన్న ఉత్సవాలలో భాగంగా వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ బీరన్నకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదేవతల పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండటంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా ఉండి ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గ్రామ దేవతల ఉత్సవాలు జరపడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు.హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ధాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 26 మే 2024 సోమ వారం రోజు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది ఈ ఎండాకాలంలో నిర్వహిస్తున్న రాగి జావా పంపిణీ కార్యక్రమానికి రాగి జావ దాతగా అనుముల ప్రశాంత్ - శివాని పెళ్లి రోజు సందర్భంగా దాతృత్వ ఫౌండేషన్ రాగి జావా పంపిణీ కార్యక్రమానికి వారు రాగి జావా దాతగా నిలిచి అందించినందుకు వారికి వారి కుటుంబానికి దాతృత ఫౌండేషన్ తరపున దాద్రాత ఫౌండేషన్ బృందం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ములుగు జిల్లా లో 74.54 శాతంగా పోలింగ్ నమోదు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠిలి

### ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.




ములుగు మే 27 : వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ములుగు జిల్లాలో 74.54 శాతం గా నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో 74.54 శాతంగా పోలింగ్ నమోదైందని జిల్లా లో మొత్తం ఓటర్లు 10299 కి గాను 7677 మంది ఓటర్లు ఓటు హక్కు ను వినియోగించు కున్నారు.వీరిలో 4975 మంది పురుషులు , 2702 మంది మహిళ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు.

## మత్స్య కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేసిన గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలోని పాల్వాయి గ్రామంలో మత్స్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశంగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో 50 మంది కార్మికులకు ఐడి కార్డులు మెమొంటోలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు



## వలిగొండలో ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి


సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో ఎన్నికల సరళిని.పరిశీలిస్తున్న. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు



జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో.

**కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి**



బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ఎన్నిక ఏదైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదే అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన పట్టభద్రుల ఎలక్షన్ ఎమ్మెల్సీ పోలింగ్ సరలిని మాజీ ఎమ్మెల్యే ,డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, తీన్మార్ మల్లన్న టీం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పరిశీలించారు.అనంతరం మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా పార్టీ కాపాడుకుంటుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేసి ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ,తీన్మార్ మల్లన్న టీం తుప్పటి శ్రీనివాస్,నల్ల నాగుల వెంకట చారి, రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్ ,వేముల వెంకట్ గౌడ్, గిద్దెల రమేష్, చెరుకూరి శ్రీనివాస్, ఎద్దు హరీష్, జ్యోతి భాస్కర్, మహాత్మాచారి, మేకల రాజు, దిడిగా రమేష్, చిన్న రామచర్ల నిమ్మ కరుణాకర్ రెడ్డి, పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ ,మేకల ఉపేందర్ రెడ్డి ,నల్ల మహేందర్, శివరాములు, నర్మెట బాలరాజు, శ్రీపతి అనిల్, అవధూత ఉమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న టీం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో..



పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో,..

## శాంతిభద్రతలకుసంబందించిన ప్రతి ఫిర్యాదుపై వెంటనేచర్యలుతీసుకోవాలి.

### ప్రజా దివస్ లో జిల్లా ఎస్పీ రితిరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.




శాంతిభద్రతలకుసంబంధించినసమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్,కువచ్చేఫిర్యాదుల పైవెంటనేచట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లాపోలీసుకార్యాలయంలో వివిధమండలాల నుంచి వచ్చిన (12/ మంది బాధితుల నుంచి ఎస్పీపిర్యాదులుస్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో జిల్లాఎస్పీఫోన్‌లోమాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో జిల్లాఎస్పీతెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై వెంటనేచర్యలుచేపట్టాలని,విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికనుఅందజేయాలని జిల్లాఎస్పీ పోలీస్ అధికారులనుఆదేశించారు. ప్రజా దివస్ సందర్భంగా వచ్చిన పిర్యాదులలో భార్య భర్తల గొడవ కు సంబంధించి(01)ఫిర్యాదు.భూ వివాదాలు, గొడవలకు సంబందించి (04), ప్లాట్ కబ్జాకు సంబంధించి(03),పైపు లైన్,ధ్వంసంకుసంబంధించి (01),,మినుములు కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని( 01),ఇతరఅంశాలకు సంబంధించి(02) పిర్యాదులు వచ్చాయ నీ జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులుతెలియజేశారు.

## కౌంటింగ్ ఏర్పాటు కేంద్రాలను సందర్శించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి

ప్రజా గొంతుక న్యూస్ మే 27, కీసర ప్రతినిధి





మేడ్చల్ జిల్లా, కీసర మండలం భోగారం గ్రామంలోని హెూలీ మేరీ కళాశాలలో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్ లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాటు కేంద్రాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, మల్కాజ్గిరి జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, డిసి పి పద్మజతో కలిసి ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి కౌంటింగ్ సెంటర్లో సి సి కెమెరా, బారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతుల గురించి కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు వివరించారు. ఏజెంట్ల సమక్షంలో కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### (67) మోటార్ సైకిల్లు స్వాధీనము జిల్లా యస్పీ చందనా దీప్తి ఐపిఎస్

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//








తెలంగాణ రాష్ట్రం లో గత కొంతకాలం నుండి నల్లగొండ, తిప్పర్తి, మిర్యాలగూడ, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, భువనగిరి, మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని పిడుగురాళ్ల, దాచేపల్లి, చిలకలూరిపేట, యెడ్ల పాడు, మంగళగిరి, గుంటూరు ప్రాంతాల్లో బుల్లెట్ మరియు పల్సర్ మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుచూ పోలీసులకు సవాలు గా మారిన (05) గురు సభ్యులు గల అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జిల్లా ఎస్పీ శ్రీమతి. చందనా దీప్తి-ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్గొండ-డి.ఎస్.పి కే శివరాం రెడ్డి పర్యవేక్షణ లో నల్గొండ-టుటౌన్ సర్కిల్ సిఐ బి.డానియెల్ కుమార్ ఆధ్వర్యం లో నల్గొండ-టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఆర్ నాగరాజు మరియు హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి,కానిస్టేబుల్ లు బాలకోటి, లింగస్వామి, మహేశ్ లు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.90 లక్షల విలువైన (20) బుల్లెట్ మోటార్ సైకిళ్ళు మరియు (47) పల్సర్ మోటార్ సైకిళ్ళు మొత్తం 67 బైకులు స్వాధీనము చేసుకున్నారు.

నేరస్థుల వివరాలు.

1.తుపాకుల వెంకటేష్ %ూ/శీ% రాంబాబు, వయస్సు.30 సంవత్సరములు, కులము.ముదిరాజ్, వృత్తి.మార్కెటింగ్ ఇంటి నెంబర్.112-82, చిలకలూరిపేట గ్రామము మరియు మండలము, పల్నాడు జిల్లా. (ఇతనిపై గతములో ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు.475/2022 యు/ఎస్ 341,397,427 ఐ పీసీ ధారి ధోపిడీ కేసు కలధు. ఇట్టి కేసు నందు ఇతడు మూడు నెలలు ఒంగోలు జైలులో ఉండి ఏప్రిల్-2023 న బెయిల్ మీద బయటకు వచ్చినాడు)

2.గువ్వల శబరీష్ తండ్రి మాల్యాద్రి, వయస్సు.26 సంవత్సరములు, కులము.బోయ, వృత్తి.వి-కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ సూపర్ వైసర్, కొంపెల్లి, హైదరాబాద్ కనిగిరి గ్రామము మరియు మండలము, ప్రకాశం జిల్లా. (ఇతనిపై కందుకూరు పోలీసు స్టేషన్ ప్రకాశం జిల్లా నందు క్రైమ్ నెంబరు.178/2019 యు/ఎస్ 454, 380 ఐ పి సికేసు కలదు.)

3.గుంజి అంకమ్మ రావు తండ్రి రామయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.వడ్డెర, వృత్తి.కూలీ కావూరు గ్రామము,చిలకలూరిపేటమండలము,పల్నాడుజిల్లా. (ఇతని పై చిలకలూరి పేట రూరల్ పి ఎస్ నందు 57/2024, యు/ఎస్ 379 ఐపిసి దొంగతనం కేసు నందు ఏప్రిల్-2024 లో నరసారావుపేట జైలు కి వెళ్ళి మే-2024 బెయిల్ మీద బయటకు వచ్చినాడు)

4.మెట్టుపల్లి శ్రీకాంత్ తండ్రి యాదయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.యాదవ, వృత్తి.ఆటో డ్రైవరు జానపాడు గ్రామము, పిడుగురాళ్ల మండలము, పల్నాడు జిల్లా. (ఇతనిపై గతములో ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు.475/2022 యు/ఎస్ 341,397,427 ఐపిసిధారి ధోపిడీ కేసు కలధు. ఇట్టి కేసు నందు ఇతడు మూడు నెలలు ఒంగోలు జైలులో ఉండి ఏప్రిల్-2023 న బెయిల్ మీద బయటకు వచ్చినాడు)

5.ఆవుల వేణు తండ్రి పోలయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.చెంచు, వృత్తి.కూలి కావూరు గ్రామము, చిలకలూరిపేట మండలము, పల్నాడు జిల్లా

నేరస్తుల నుండి స్వాదీనం చేసుకున్న మొత్తం వాహనాలు మరియు వస్తువుల వివరాలు బుల్లెట్ బైక్ లు- 20

పల్సర్ బైక్ లు-44

టీ వీ ఎస్ అప్పాచి 01

హెూండా యాక్టివా 01

హెచ్ఎఫ్ డీలక్స్ బైక్- 01( మొత్తం 67 మోటార్ సైకిళ్ళు)

సెల్ ఫోన్ లు 05

ఒక డమ్మీ పిస్టల్ 01

పై వాహనాల యొక్క మొత్తం విలువ రూ.90 లక్షలు

నేరస్తులు నేరం చేయు విధానం ఎంవో పై నేరస్తులు రెండు ముఠాలుగా ఏర్పడి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నల్గొండ ,తిప్పర్తి ,మిర్యాలగూడ ,సూర్యపేట , భువనగిరి , పిడుగురాళ్ల, దాచేపల్లి ,చిలకలూరిపేట , యెడ్లపాడు,మంగళగిరి పట్టణాలలో రద్దీ గా ఉన్న ప్రదేశాలలో మరియు ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉన్న బైక్ లను రెక్కి నిర్వహించి ఎవరికి అనుమానం రాకుండా నేరాలు చేస్తారు. వారిలో నేరస్థుడు ఏ1 అయిన తుపాకుల వెంకటేష్ బైక్ యొక్క హాండిల్ లాక్ లను విరగొట్టి బ్యాటరీ వైర్లను కలిపి బైక్ లను స్టార్ట్ చేసి దొంగలించుకొని,అట్టి బైక్ ల నెంబర్ మార్చి అధె రంగు మరియు అదే కంపెనీ కి చెందిన మరొక బైక్ యొక్క నెంబర్ అమర్చుతారు. దీనివల్ల పోలీసు వాహనాల తనిఖీ లో దొరకాకుండా జాగ్రత్త పడతారు, తెలంగాణలో దొంగలించిన బైక్ లను ఆంధ్ర ప్రదేశ్ లో, ఆంధ్రప్రదేశ్ లో దొంగలించిన బైక్ లను తెలంగాణలో అమాయక ప్రజలను గుర్తించి వారికి తమ సొంత బైక్ అని చెప్పి,డబ్బులు అత్యవసరం గా అవసరం ఉన్నాయి అని మాయమాటలు చెప్పి మోసం చేసి వారిని నమ్మించి బైక్ లను తక్కువ ధర కు అమ్ముతారు. వీరిలో ఏ2 అయిన గువ్వల శబరీష్ బైకులను దొంగలించే సమయం లో ఎవరైనా ఎదురు తిరిగితే వాళ్ళను డమ్మీ పిస్టల్ చూపించి భయ భ్రాంతులకు గురి చేయుటకు తన వద్ద పెట్టుకుంటాడు.ఏ3 అయిన అంకమ్మ రావు మరియు ఏ4 అయిన శ్రీకాంత్ దొంగిలించి తెచ్చిన బైక్ లను ఏ1 మరియు ఏ2 యొక్క ఆదేశాలతో నెంబర్ ప్లేట్లను మార్చి రహస్య ప్రదేశాలలో దాచి అట్టి బైక్ లను అమాయక ప్రజలకు అమ్ముతారు. ఆ విధంగా వచ్చిన డబ్బులను అంధరూ సమాన%శీ%గా పంచుకుంటారు. తేదీ:26-05-2024 నాడు నల్గొండ పానగల్ బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పై నేరస్థులు అనుమానాస్పదం గా కనిపించడం తో నల్గొండ-టు టౌన్ పోలీసులు పట్టుబడి చేసి నేరస్తుల నుండి బైక్ లు, మొబైల్ ఫోన్లు మరియు ఒక డమ్మీ పిస్టల్ ను స్వాదీన పరచుకోవడం జరిగింది. పై నేరస్థులను అరెస్టు చేసి, బైక్ లను స్వాదీనం చేసుకోవడం లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులైన

కే.శివరాం రెడ్డి, డి.ఎస్.పి నల్గొండ, బి.డానియెల్ కుమార్ నల్గొండ-టు టౌన్ సర్కిల్ సి ఐ ఆర్.నాగరాజు, ఎస్ఐ నల్గొండ-టు టౌన్, మరియు జివిష్ణువర్ధన్ గిరి హెడ్ కానిస్టేబుల్, నల్గొండ-టుటౌన్ కానిస్టేబుల్ లు ఎల్ బాలకోటి, డి లింగస్వామి, వో మహేశ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# వనపర్తి నేల మరిచిపోలేని వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ

## ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా.......

భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నీ వనపర్తి నేలఎల్లప్పటికిగుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని నంది హిల్స్లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రధానమంత్రిగా కొనసాగిన జవహర్లాల్ నెహ్రూ కి చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఛీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు చీర్ల సత్యం, జంపన్న, కృష్ణ బాబు, యాదగిరి, మధు గౌడ్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రహీం, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, చుక్కరాజు బొంబాయి మన్నెంకొండ నందిమల్ల చంద్రమౌళి, లతీఫ్, కో ఆప్షన్ నెంబర్ కైరున్ షఫీ,




ఎంపీటీసీ నాగరాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉద్యోగ ఉపాధి పై యువత ముందుచూపుతో నడవాలి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా....

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావార్చి హోటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగ లను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన పేర్కొన్నారు

ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, గుమ్మడం వెంకట్రాంరెడ్డి, శ్రీరంగాపురం మండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ బాక్సుల తరలింపు ప్రక్రియను పరిశీలించిన :: జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 27: వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ బాక్సుల తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి పరిశీలించారు.సోమవారం ములుగు జిల్లా లో పోలింగ్ ముగిసిన అనంతరం ములుగు కలెక్టరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ నుండి, పోలింగ్ బాక్సులు నల్గొండ జిల్లా కు తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ బాక్సుల తరలింపు పకడ్బందీగా జరగాలని సూచించారు. పోలైన బ్యాలెట్ బాక్స్ , బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం 16, పేపర్ సిల్ అకౌంట్ , పి ఓ డైరీ , పి ఓ డిక్లరేషన్ , జంబో బ్యాలెట్ బాక్స్ తాళాలు సరిగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రత్యేక వాహనం ద్వారా నల్గొండ కేంద్రానికి పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, తహసిల్దార్ విజయభాస్కర్, ఎన్నికల తహసిల్దార్ విజయ్ కుమార్, జయదేవ్ , ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్ట వేసే నాయకులే కరువయ్యారు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 27



మంథని మున్సిపల్ పట్టణంలోని రోజు రోజుకు విచ్చలవిడిగా ప్రభుత్వ సరఫరా చేసిన రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతుంది ఈ దందా వెనకాల ఎవరు ఉన్నారో ఎక్కడి నుంచి ఎక్కడికి సాగుతుందో బియ్యం వ్యానుతో దొరికిన అస్లాం అనే డ్రైవర్ నుంచి వివరాలు ఎలా సేకరిస్తారు వేచి చూడాలి మరి ఇకనుంచి అయినా దీనికి స్వస్తి పలకాలని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు ప్రజల నోటికాడి బుక్కను గద్దల తనుకపోతున్న ఇలాంటి వ్యాపారస్తులను కఠిన శిక్షలు విధించి పీడీ యాక్ట్ కేసులు పెట్టాలని ప్రజలు వాపోతున్నారు పేద ప్రజలకు సర పరా చేస్తున్న ఈ బియ్యాన్ని తక్కువ ధరకు కొని ఎక్కువ ధరలతో లాభాలు గడిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు ఇకనుంచి అయినా అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని ఒకవేళ తీసుకోకుంటే కలెక్టర్ ,సివిల్ సప్లై అధికారులకు ,మంత్రికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ప్రజలు కోరుతున్నారు .

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ ఏజెంట్ గా భద్రాచలం మాజీ శాసనసభ్యులు

- దుమ్ముగూడెం 229 పోలింగ్ బూతులో
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు
- మల్లన్న గెలుపు కోసం పల్లకి మోసిన నేత

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం :





ఆయన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది . వీర విధేయతకు నిదర్శనం. కష్టకాలంలో కాంగ్రెస్ కు వెన్నుదన్నుగా నిలిచిన నేత . ఎవరు ఎన్నిసార్లు పార్టీలు మార్చినా... కన్న తల్లి లాంటి కాంగ్రెస్ ను వీడని అసలు సీసలైనా కాంగ్రెస్ వాది. కోట్లాది రూపాయల ఆఫర్లను తృణప్రాయంగా తోసిపుచ్చిన నిజాయితీపరుడు. మూడు రంగుల కాంగ్రెస్ జెండా అంటే ఆయన మురిసిపోతాడు . ఇదిగో సాధారణ కార్యకర్త వలె... సోమవారం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఆయన పోలింగ్ ఏజెంట్ గా పని చేస్తున్నారు. ఆయనే పొదెం వీరయ్య. భద్రాచలం మాజీ శాసనసభ్యులు. మూడుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసిన కాంగ్రెస్ వీర విధేయుడు. ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం పోలింగ్ బూత్ ఏజెంట్ గా అవతారం ఎత్తరు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో దుమ్ముగూడెం మండలం, దుమ్మగూడెం గ్రామం 229 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ లో పొదెం వీరయ్య కాంగ్రెస్ తరపున బూత్ ఏజెంట్ గా బాధ్యతలు చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడిగా, ఏఐసీసీ స్థాయిలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందిన పొదెం బూత్ ఏజెంట్ గా బాధ్యతలు చేపట్టేందుకు ముందుకు రావడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా బరిలోకి దిగిన సమయంలో ఇదే మండలం నుంచి పొదెంకు కాస్త తక్కువ ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో దుమ్ముగూడెం మండలం పై పూర్తిస్థాయిలో పార్టీపై ఏకాగ్రత నిలుపుతూ వస్తున్న పొదెం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపటానికి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బూతు ఏజెంట్ గా బాధ్యతలు నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆఖరి క్షణంలో ఓటమిపాలైన పొదెం ఎన్నికల అనంతరం కూడా... పార్టీని అంటిపెట్టుకొని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు సాగుతున్న విషయం విధితమే. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు సాధించేందుకు తనదైన శైలిలో భద్రాచలం నియోజకవర్గంలో పొదెం చక్రం తిప్పారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకు ఆది నుంచి పొదెం కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేశారు...

## శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

### జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కేంద్రంలోనిశాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి,అన్నారు ఈ రోజు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి, ఫ్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 11 ఫిర్యాది దారులు రావడం జరిగినది.భూ ఫిర్యాదులు 04

పరస్పర గొడవలు 04

భార్య భర్తల ఫిర్యాదులు 03.



## ఓటు హక్కు వినియోగించుకున్న ములుగు జిల్లా కలెక్టర్

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 27: వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం-195 లో సామాన్యురాలిగా క్యూ లైన్ లో నిలబడి ములుగు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. అనంతరం కలెక్టర్, మాట్లా డుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## అమరవీరుల స్థూపానికి ముస్తాబ్ చేయండి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి పట్టణంలోని అమరవీరుల స్తూపానికి ముస్తాబు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కాశన్న యాదవ్, మహబూబ్అలీ లు కలసి అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్నారు. వారిని ప్రతి ఏడాది ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## హైదరాబాద్ నుంచి పుదిచ్చేరి కి సైకిల్ యాత్ర ప్రారంభించిన నీలం మధు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 27

హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి నలుగురు సైకిలిస్ట్ లు ప్రారంభించిన సైకిల్ యాత్రను మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రారంభించారు.

సోమవారం చిట్కుల్ లోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో సైక్లింగ్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.బీ హెచ్ ఈ ఎల్ కు చెందిన నలుగురు యువకులు ధనరాజ్ గౌడ్,అరుణ్ తేజ్ గౌడ్, బద్రీనాథ్,పవన్ లు చిట్కుల్ నుంచి పుదుచ్చేరి వరకు ఈ సైకిల్ యాత్ర చేయనున్నారు. సుమారు 11 నుంచి 12 రోజులు సైకిల్ పై ప్రయాణించి పుదుచ్చేరికి చేరుకోనున్నారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూఈ నలుగురు యువకులు సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. హైదరాబాదు నుంచి పుదుచ్చేరి మధ్యలో వివిధ ప్రాంతాల సాంస్కృతిని ప్రజలకు చేరవేసే విధంగా యువకులు నడుంబిగించడం సంతోషంగా ఉందన్నారు. సైకిల్ పై యాత్రను కొనసాగిస్తున్న యువకులకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సైక్లిస్ట్ ల సమస్యల పరిష్కారానికి వారి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇటుక్ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజి సర్పంచ్ వెంకన్న, మాజీ పాక్స్ చైర్మన్ నారాయణరెడ్డి, తిరుమల్ రెడ్డి, సంగ్రం,మధుసూదన్,శివ, తధితరులు పాల్గొన్నారు

## ఇసక దందా ముగిసేది ఎప్పుడు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 27



మానేరు నుండి విచ్చలవిడిగా ఇసుక రవాణా అవుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు టాక్టర్లతో ఇసుక రవాణా అవుతున్నప్పటికీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు ఈ ఇసుక రవాణాపై స్పందించకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. మంథని చెందిన ఒక వ్యక్తి ఇసుకతో కోట్లు గడించి వ్యాపారం చేస్తున్నారు . తక్షణమే చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు

# రైతుల గోస ప్రభుత్వానికి,అధికారులకు పట్టావా?

### సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ఏవో కు వినతిపత్రం



ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జిల్లా సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వడ్ల కనుగోలుపై ఏవో కి వినతిపత్రం ఇచ్చినారు. అనంతరం వారు మాట్లాడుతూ.జిల్లాలో వడ్ల కొనుగోలులో వ్యాపారులు,కొనుగోలు దారులు,రైస్ మిల్లర్లు,ట్రాన్స్ పోర్టు కుమ్మక్కై 40 కిలోల బస్తాకు తాలు,తేమ పేరుతో రెండు నుండి ఐదు కిలోలు కటింగ్ చేస్తున్నారని,అంతేగాక లారీ మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత అన్లోడ్ కావాలంటే కటింగ్ ఒప్పుకోవాలని బెదిరిస్తున్నారు. ఐకెపి సెంటర్ లో కొనుగోలు చేయకుండా పక్క గ్రామాల్లో తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఐ కే పి సెంటర్ లో కొనుగోలు చేసినట్టుగా రాస్తున్నారు.

లారీలు రావడానికి 3000 నుంచి 5000 రు.వరకు రైతుల వద్ద వసూలు చేస్తున్నారు. పంట పండించేటప్పుడు కన్నా అమ్ముకునేటప్పుడు అనేక రకాలుగా రైతులు దోపిడీకి గురౌవుతున్నారు.ప్రభుత్వం కొనుగోలు సక్రమంగా లేకపోవడం వల్ల కొంతమంది రైతులు అనివార్యంగా మధ్య దళారీ చేతుల్లో మోసపోతున్నారు. తక్కువ రేటు కూడా అమ్ముకుంటున్నారు.సిపిఎం.జిల్లా,గ్రామ నాయకులు గత వారం నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడడం జరిగింది.

రైతుల జీవితాలు గాలిలో దీపం లాగా మారిపోయింది.కష్టపటి పంట పండించిన రైతుకు నేడు మిగిలేది అప్పులు,వడ్డీలు అన్నట్లుగా ఉన్నది.జిల్లాలో వడ్లు వచ్చి 20,30 రోజులు గడుస్తున్న కొన్ని మండలాల్లో ఎక్కడి వడ్లు అక్కడనే ఉన్నాయి.వర్షం వస్తే రైతులు నిండమునిగిపోతారు.కాంటా వేసిన బస్తాలు కూడ తరలించాలేని దుస్తితి ఉన్నది.రైతులు గోస పడుతుంటే జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారని రైతును కాపాడుకోవాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీ రెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. రైతును కాపాడుకొవలంటే స్వామినాథన్ సిఫార్సులు అమలుకు,ప్రభుత్వాలు కృషి చేయాలని,రైతన్నను ఆదుకొని అండగా ఉండాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి , సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజేశ్వరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు,దూలం శ్రీనివాస్, సిపిఎం శాఖ కార్యదర్శిలు ఉమారాణి, సిడం సమ్మక్క,బొండ్ల సరిత కరింభీ ,రైతులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, అభినవ్,సత్యనారాయణ సిపిఎం నాయకులు సిడం సమ్మక్క,కుమార్,మధు,యామిని,రమాదేవి,బుధక్క,కరింభీ శంకరక్క,మడె తిరుపతి, కందుల రమేష్ ,సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు

# సకల ఏర్పాట్లు పూర్తిచేసి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి....

### – భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషనర్లు గ్యనేష్ కుమార్, డాక్టర్ సుక్ భీర్ సింగ్ సందు లతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ,,జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుకౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హల్ కు ఈవీఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో సమావేశంలో డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల పోస్టులను ప్రకటించాలి
### జూన్ 27న రాష్ట్ర వ్యాపితంగా హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు
### జూన్ 11న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం




షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు నెలలో గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో నిర్వహించాలని ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగిందని, జూన్ 11న హైదరాబాద్ లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంగం సన్నాహక సమావేశం ఉంటుందని ఎన్పిఆర్డి తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగింది.చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ... కవి, రచయిత, బాధిరుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాపితంగా జరుపుతున్నామని అన్నరు. జూన్ 27న రాష్ట్ర స్థాయి వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గిస్తూ స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వారి వైఖరి మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమ%శీ% కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

ఆగష్టు నెలలో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామని, జూన్ 11న హైదరాబాద్ లో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో నియోజకవర్గంలో పోలైన ఓట్లు

ప్రజా గొంతుక మే 27
అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



Conduct of Elections Rules, 1961
(Statutory Rules and Order)
FORM 16
[See rule 45, 56(7) and 56A(7)]
PART I, BALLOT PAPER ACCOUNT

Election to the Legislative Council from the Nalgonda Graduates' Constituency
Name of Graduate Segment Warangal - Khammam - Nalgonda graduate
(in the case of election from a Graduate Constituency)
No. and Name of Polling Station 263 A Govt Junior college Mulkalapalli

| Serial Nos. From | To | Total No. |
|---|---|---|
| 216353 | 217182 | 830 |

1. Ballot papers received 830
2. Ballot papers unused (i.e. not issued to voters) 291
   (a) With the signature of Presiding Officer -0-
   (b) Without the signature of Presiding Officer 291
   * Total: (a+b) 291
3. * Ballot papers used at the Polling Station (1-2 = 3) 539
4. *Ballot papers used at the Polling Station but NOT INSERTED INTO THE BALLOT BOX: -0-
   (a) Ballot papers cancelled for violation of voting procedure under rule 39 -0-
   (b) Ballot papers cancelled for other reasons. -0-
   (c) Ballot papers cancelled as tendered ballot papers -0-
   * Total: (a+b+c) -0-
5. *Ballot papers to be found in the ballot box (3-4-5) 539

*(Serial numbers need not be given)

Date 21/05/2024

Signature of Presiding Officer

1. Form 16 Ins. by Notifn. No. S.O. 470A, dated the 27th August, 1971 and subs. by Notifn. No. S.O. 518(E), dated the 7th September, 1979.

ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో పట్టభద్రుల ఓట్లు మొత్తం 5202 నియోజకవర్గంలో ఉండగా పోలైన ఓట్లు మొత్తం 3685,పోలింగ్ శాతం 71% గా నమోదు కావడం జరిగింది.మండలాల వారిగా పోలింగ్ ఓట్లు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ములకలపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్-263 పోలింగ్ ఓట్లు మొత్తం 808

పోలన ఓట్లు 539 పోలింగ్ శాతం 67% నమోదు కావడం,దమ్మపేట

పోలింగ్ స్టేషన్ నెంబర్-264 పోలింగ్ ఓట్లు మొత్తం 1021 పోలైన ఓట్లు 734 పోలింగ్ శాతం 72%,దమ్మపేట పోలింగ్ స్టేషన్ నెంబర్ 265 పోలింగ్ ఓట్లు మొత్తం 631

పోలైన ఓట్లు 447, పోలింగ్ శాతం 71% అశ్వారావుపేట పోలింగ్ స్టేషన్ నెంబర్-266 పోలింగ్ ఓట్లు మొత్తం 652 పోలైన ఓట్లు 486, పోలింగ్ శాతం 75%,అశ్వారావుపేట పోలింగ్ స్టేషన్ నెంబర్-267 పోలింగ్ ఓట్లు మొత్తం 673 పోలన ఓట్లు 477, పోలింగ్ శాతం 71%,అన్నపురెడ్డిపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్-268 పోలింగ్ ఓట్లు మొత్తం 638 పోలైన ఓట్లు 448 పోలింగ్ శాతం 71% పోలింగ్ స్టేషన్ నెంబర్-269 పోలింగ్ ఓట్లు మొత్తం 783 పోలైన ఓట్లు 554 పోలింగ్ శాతం 71% గా ఈ విధంగా అశ్వరావుపేట నియోజకవర్గం లో మండలాల వారిగా పోలింగ్ శాతం నమోదు కావడం జరిగినాయి.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎండి జహంగీర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలింగ్ స్టేషన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



# పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకున్న దబ్బటి శేఖర్



ప్రజా గింతుక న్యూస్/చౌటుప్పల్

వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల జరుగుతున్న సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటిశేఖర్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 413 నెంబర్ పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నికలు మొదటిసారిగా తన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశం అని అన్నారు.

# బీసీజి టికా పై జిల్లా స్థాయి శిక్షణ...

### – ఇంటింటి సర్వే తో లబ్ధిదారుల గుర్తింపు
### – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్



ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో ఉన్న పెద్దలందరికీ బీసీజి టీకా అందించేందుకు సిబ్బందికి జిల్లా శిక్షణ అందించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి లోనే మిలీనియం హాల్ లో పెద్దలకు టీబీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు , పర్యవేక్షణ అధికారులకు, ఆశ నోడల్ పర్సన్, టీబీ నోడల్ పర్సన్స్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ అందించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందనీ, ఈ శిక్షణ తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు అదేవిధంగా ఈ బి.సి.జి. వాక్సిన్ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాగా చిన్న పిల్లలకు ఇచ్చేదని, పెద్దవారికి అడల్ట్ డోస్ ఇస్తారని, ఈ వ్యాక్సిన్ పైన అపోహలు పడొద్దని అన్నారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు ఎవరెవరికి ఇవ్వాలనేది ఇంటింటి సర్వే ఆధారంగా గుర్తిస్తున్నామని అన్నారు అనంతరం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్స్ డా .విష్ణు, డా.అతుల్ నజీమ్, స్టేట్ టి.బి. కోఆర్డినేటర్ డా.ఆదిత్య,

ఎం.ఎస్.ఎచ్ శ్రీ రాజేశ్వర్ లు, వైద్యులకు,వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణ లో ఈ వాక్సిన్ విజయవంతం పై అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.కృపా బాయి, డా.కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం ఉంచిన భూమిపై కొందరి కన్ను.....



మనోహరాబాద్ 27మే(ప్రజా గొంతుక)

పలు విధాల గ్రామాభివృద్ధికై ఉంచిన ప్రభుత్వ భూమిపై కొందరి కన్నుపడి ఖరీజు ఖాతా భూమిని పట్టా భూమిగా మార్చి అమ్ముకుంటున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.కొండాపూర్ గ్రామంలో 144 సర్వే నంబర్ లో 11.42 ఎకరాల భూమి మొదటి నుండి ఖరీజ్ ఖాతా భూమిగా ఉండగా,కొందరు తమ స్వార్ధ ప్రయోజనం కోసం స్థానిక నాయకునితో కలసి పట్టా భూమిగా మార్చి అమ్ముకున్నారు.కొనుగోలు చేసిన వారు భూమి చుట్టూ గోడను నిర్మిస్తుండగా ఆగ్రహానికి గురైన గ్రామంలోని మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని గోడ నిర్మాణాన్ని కుల్చివేసి,పనులను ఆపివేశారు.మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామం ఇండస్ట్రీ ఏరియా కావడంతో భూములు కోట్లు పలుకుతుండడంతో కొందరు ఖరీజ్ ఖాతాగా ఉన్న భూమిని అధికారులతో కుమ్మక్కై పట్టా భూమిగా మార్చారని ప్రజలు వాపోయారు.గ్రామస్తుడు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ ఖరీజ్ ఖాతా భూమి అని,ఎన్డీసీ లేకుండానే పట్టా మార్పిడి చేసుకున్నారని ఆయన తెలిపారు.గోడ నిర్మిస్తున్న వ్యక్తులు అక్కడకు చేరుకోగానే ప్రజలకు వారికి మధ్య వాగ్వివాదాలు జరగడంతో పోలీసులు అక్కడకు చేరుకొని గొడవను సద్దుమణిగించారు.ఈ భూమిపై ఒక వ్యక్తి కన్ను పడి అధికారుల అండదండలతో ఎన్ఓసి లేకుండానే అక్రమంగా పట్టా మార్పిడి చేసుకొని కొంతమంది వ్యక్తులకు కోట్లకు అమ్ముకొని సొమ్ముచేసుకుని వెళ్లిపోయాడని గ్రామస్తులు ఆగ్రహించారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఈ భూమి ఖరీజ్ ఖాతా భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదై ఉందని గ్రామస్తులు తెలిపారు.ఈ భూమి గ్రామ అవసరాలతో పాటు ఇండ్లు లేని నిరుపేదలకు స్థలం మంజూరు చేస్తే ఇల్లు నిర్మించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టి ఖరీజ్ ఖాతా భూమిని అక్రమంగా పట్టా మార్పిడి చేసిన విషయంపై విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

రామగుండం కమీషనరేట్ అధికారులకు, సిబ్బంది కి కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని రామగుండం కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు - 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని రామగుండం కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి, తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారని అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సీపీ సూచించారు.

కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి తెలంగాణ పోలీస్ అకాడమీ లో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, కమీషనరేట్ పరిధిలోని సీఐ, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.




## వ్యక్తిగత గొడవల వల్ల ప్రభుత్వ చెట్టు బలి



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండలం చెరుకుపల్లి గేటు మీద ఎందరో వాహన దారులకు,ప్రాయాణికులకు నీడ నిచ్చే వేపచెట్టు పెద్దమాను చెట్టు వ్యక్తిగత గొడవలకు బలి అయ్యాయి ఇవి రోడ్డు వెంబడి ప్రభుత్వ భూమిలో కలవు ఈ వేప చెట్టు కింద ఒక వ్యక్తి హొటల్ నిర్వహిస్తూ ప్రయాణికులకు కూర్చునే సదుపాయం కల్పించి జీవనం గడుపుతున్నాడు అది చూసి మరో వ్యక్తి అక్కడ డబ్బ వేయాలని చూస్తే ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది ఆ తర్వాత గొడవ సద్దు మణిగింది కాని సోమవారం ఉదయం పెద్దమాను చెట్టు కొమ్మ ఇరిగి పడడంతో ఇదే అదునుగా చేసుకొని ఆ చెట్టు కింద నడిచే హొటల్ తొలగించాలని వేప చెట్టును కూడా నరికేశారు అక్కడ అపుడు ఉన్న చెరుకుపల్లి ఆటో డ్రైవర్స్ వేప చెట్టు ఎందుకు నరుకుతున్నారు అని అడగడంతో ఆటో డ్రైవర్స్ మీదకు గొడవకు పోయారు ఒక పక్క ప్రభుత్వం నర్సరీల ద్వారా చెట్ల పెంపకం చేపడుతుంటే ఇలా ప్రభుత్వ చెట్లు నరకడం ఎంత వరకు సమంజసం అని ప్రయాణికులు, వాపోతున్నారు సామాజిక వేత్తలు అధికారుల నిర్లక్ష్య దోరణి వలన చెట్లు బలి అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైన అధికారులు చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు అధికారులను కోరారు.

## బాధ్యత పట్ల అలసత్వం వహిస్తున్న ఆధార్ సెంటర్ నిర్వాహకుడు

**పట్టించుకోని అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ నిర్వహకుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆధార్ కార్డు కోసం వచ్చిన ప్రజల పట్ల నిర్లక్ష్యం గా సమాధానం చెపుతూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ప్రజలు వాపోతున్నారు సోమవారం ఐదుగురు ఆధార్ కోసం సెంటర్ దగ్గరకు వస్తే వారిని వెయిటింగ్ లో పెట్టి పది నిమిషాలలో వస్తా అని చెప్పి రెండు గంటలు నిరీక్షణ చేయించాడు ఆ రెండు గంటల వరకు సెంటర్ దగ్గర యాభై మంది జమ అయ్యారు. ప్రతి రోజు ఇలాగే వచ్చిన కస్టమర్ ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం పై అధికారులు కూడా పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోచంపల్లి మరియు వలిగొండ పోలింగ్కేంద్రాలని సందర్శించిన భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండము



రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం రోజున పెద్దపల్లి జోన్ మంథని పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి, మంథని పట్టణం లయన్ గడ్డ ఏరియా లోని ఒక ఇంట్లో నుండి ట్రాలీ ద్వారా అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సై , సిబ్బంది ఆకస్మిత తనిఖీ చేయగా టీఎస్ 12 యుబి 7425 నెంబర్ గల ట్రాలీ లో సయ్యద్ అస్లాం కు చెందిన సుమారు 40 క్వింటాళ్ల బియ్యాన్ని, మంథని గంగాపూర్ గ్రామ శివారు ఏరియా లోని రాచర్ల రమేష్ కు చెందిన గుడిసెలోనిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్నిటాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించి స్వాధీన పరుచుకున్నారు.రెండు ప్రాంతాలలో పట్టుకొన్న 60 క్వింటాళ్ల పిడియస్ బియ్యం , ట్రాలీ ని తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నాగులు మీరా

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో పోలింగ్ బూత్ 366లో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్,జిల్లా మైనారిటీ నాయకులు నాగుల్ మీరా ద తన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అమూల్యమైన ఓటు హక్కును వినియోగించు కున్నారు ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ వర్ధంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



భారత దేశ తొలి ప్రధాన మంత్రి ఆధునిక భారత నిర్మాత భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బాచుపల్లి లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, 21 వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), 24 డివిజన్ ఇంచార్జి మల్లికార్జున్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ . లాయక్,డివిజన్ అధ్యక్షలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, మేడా శ్రీనివాస్, గఫ్ఫార్, శ్రీశైలం యాదవ్, మధుసూదన్ రెడ్డి, కలీం, అజయ్, ఖయ్యుమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కుటుంబ సభ్యులకు అందజేత

ప్రజా గొంతుక ఓదెల :



గత పది రోజుల క్రితం ఓదెలలో మరణించి నేత్ర దానం చేసిన తాటికొండ లక్ష్మి సంస్మరణ సభను , లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాలులో ,సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షుడు డాక్టర్ కోంట్ర వేణు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ హాజరై నేత్ర, అవయవ,శరీర దానాలపై అవగాహన కల్పించారు మరో అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కుటుంబ సభ్యులు మొండయ్య-అనసూయలకు అందజేసి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కృష్ణవేణి-ఆదినారాయణ,లావణ్య -కృష్ణ,సరిత - శ్రీనివాస్,కార్తీక్ -ఝాన్సి, మనుమలు, మనుమరాండ్లు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశ్వర్లు,అల్లం సతీష్,క్యాతం మల్లేశం,బాలసాని సంతోష్,భారత్ గ్యాస్ సత్యనారాయణ,నవీన్,వినోద్,క్యాతం ప్రసాద్,తుమ్మ మధు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటు హక్కును వినియో గించుకున్న ములుగు జిల్లా, ప్రజా గొంతుక స్టాఫ్ రిపోర్టర్ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 27:

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ములుగు జిల్లా, ములుగు మండలంలోని, జంగాలపల్లి గ్రామంలో పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియో గించుకున్న , ప్రజా గొంతుక ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దంపతులు కవ్వంపల్లి అనిల్ కుమార్, స్వప్న తమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అమూల్యమైన ఓటు హక్కును వినియోగించు కున్నామని తెలిపారు.

## రమాబాయ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**-డాక్టర్ మల్లు ప్రతిభ రమేష్**




ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏ.ఐ.ఏ.వై యస్) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం మాత రమాబాయ్ అంబేద్కర్ 89వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.మూసాపేట్ గూడ్సుషెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ దళిత నాయకులు మల్లు రమేష్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మల్లు ప్రతిభ రమేష్ విచ్చేసి రమాబాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాత రమాబాయ్ అంబేద్కర్ అంటే ఒక త్యాగం ఒక పోరాటం ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుంది అనేదానికి రమాబాయ్ జీవితమే ఉదాహరణ అన్నారు.చిన్న తనంలోనే అంబేద్కర్ ను బొంబాయి ఫిష్ మార్కెట్ లో వివాహం చేసుకొనే సమయానికి ఆమె వయస్సు తొమ్మిది సంవత్సరాలు ఉన్నత చదువుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళ్ళినప్పుడు ఇంటి భాద్యత తీసుకొని పిడుకలు అమ్మి కుటుంబం తో బాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపించేదని రమాబాయ్ కి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లల మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యం పడక బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాబాయ్ అంబేద్కర్ అని వారు తెలిపారు.తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూస్తూ తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుంది.ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నారు అనడంలో సందేహం లేదన్నారు.చివరికి ఈ పోరాటం లో అలిసి జబ్బుపడి చివరగా 1935 మే 27వ తేదీన విషజ్వరంతో మరణించిందని చనిపోయే సమయానికి ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్, కార్మిక నాయకురాలు శారదారెడ్డి, అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య, ఏ.ఐ.ఏ వై.యస్ నగర కమిటి కార్యదర్శి వినయ్ కుమార్, కర్క శివశంకర్, సప్పిడి భాస్కర్, వెంకన్న డాన్, సదామహేష్, పాషా,గురజాల రాజు, రమేష్, సుధాకర్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.